W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

10-1-2026



07

## గిరిజన ప్రాంతంలో జాతీయ కబడ్డీ పోటీలు గర్వకారణం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కొత్తగూడెం జిల్లాలో నిర్వహిస్తున్న 69వ ఎస్ జీఎఫ్ అండర్--17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలలో భాగంగా శుక్రవారం మూడో రోజు ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు జరిగాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన జట్లు హెూరాహెూరీగా తలపడగా, క్రీడలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్

### భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్‌గా గెలిచిందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం ప్రకృతి సహజ వ్యవసాయ విధానాల అమలుకు అశ్వారావుపేటను కేంద్రంగా చేసుకొని శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాలను ప్రారంభించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం రెండూ రైతులకు అత్యంత ఉపయోగకరమైన పథకాలన్నారు. గతంలో నిలిచిపోయిన యాంత్రీకరణ పథకాలను పునఃప్రారంభించి 50 శాతం సబ్సిడీతో రైతులకు యంత్ర పరికరాలు అందించడం శుభపరిణామమన్నారు.

08

**వ్యవసాయం అభివృద్ధిపైనే ప్రధాన దృష్టి..**

వ్యవసాయం అభివృద్ధి పైనే ప్రధాన దృష్టి సారించినట్లుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ మంజూరుతో సుమారు 35 సంవత్సరాల క్రితం స్థాపించిన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల దేశ విదేశాల్లో నిపుణులను తయారు చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిందన్నారు. ఈ కళాశాల అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రూ.8 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు.

భద్రాద్రి బ్యూరో, మహా



09

## కారేపల్లి జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

కారేపల్లి శ్రీలక్ష్మ కోటెక్స్ జిన్నింగ్ మిల్లులో శుక్రవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. సీసీఐ కొనుగోలు కేంద్రం గా నిర్వహిస్తున్న జిన్నింగ్ మిల్లు మిషనరి నుండి మంటలు లేచి పత్తికి అంటుకోవటంతో జిన్నింగ్ మిల్లు ప్రాంతం దట్టమైన పొగ కమ్మింది.



10

## పోరుకు 'సై' అంటున్న మాజీలు..!

కార్పొరేషన్ ఏర్పాటుపై పిటిషన్ల మూలంగా అసలు ఎన్నికలు జరుగుతాయో లేవో తెలియదు కానీ పోరు హడావుడి మాత్రం రోజురోజుకు అధికమవుతుంది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కడంతో పాటుగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న మాజీ కౌన్సిలర్లంతా ప్రధాన పార్టీలతో చర్చలు జరుపుతున్న పరిస్థితి నెలకొంది.



05

## పేదలకు సంక్షమ పథకాలు వరం

పేదవర్గాలకు మునుపెన్నడూ లేనివిధంగా పెద్దమొత్తంలో సంక్షమ పథకాల డబ్బులు మంజూరు కావడంతో కొత్తగూడెం నియోజకవర్గంలో సంక్షమ సంబురం నెలకొంది.

# ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు లక్ష్యంగా ప్రచార యాత్ర

- రెండు తెలుగు రాష్ట్రాలలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి సుఫల యాత్ర
- 20 నుంచి భక్తరామదాసు జన్మస్థలం నుంచి ప్రారంభం
- సిద్ధార్థ యోగ విద్యాలయం, ప్రకృతి వైద్యులు డాక్టర్.రామచంద్రరావు

**నేలకొండపల్లి, జనవరి 9 మహా:** ఆరోగ్య వంతమైన సమాజం కోసం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్స్వామి సుఫల యాత్రను రామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి నుంచి ప్రారంభించనున్నట్లు సిద్ధార్థ యోగ విద్యాలయం ప్రకృతి వైద్యులు డాక్టర్.రామచంద్రరావు పేర్కొన్నారు. స్థానిక యోగ విద్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో సుఫల ప్రచార పాదయాత్ర ను, చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు. ప్రజల సంక్షమం. ఆరోగ్యవంతమైన 'సమాజం కోసం, కాలుష్య రహిత సారవంతమైన భూమిని కాపాడుకోవటం కోసం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్స్వామి సుఫల యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. నేటి సమాజంలో పెరిగిపోతున్న కాలుష్యం విష రసాయనాలు వాడకం వీటి ద్వారా విషాలు చేరటం వలన ఆహారం కలుషితమై అనారోగ్యాలు పెరుగుతున్నాయిని అన్నారు. దీనికి పరిష్కారం భూమాత ను రక్షంచుకోవటం, కాలుష్య రహితంగా ఉన్న భూమిని కాపాడుకుని సారవంతమైన భూమిగా చేసుకోవాలని ఆయన చెప్పారు. దీని వలన మంచి పంటలు పండి ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని అన్నారు. భూమి బాగుండాలి... పంట బాగుండాలి. రైతు బాగుండాలి...అవి తిన్న ప్రజా సమూహాలు బాగుండాలనే లక్ష్యంతో ఏపీ, తెలంగాణ లో చిన్న జీయర్స్వామి సుఫలా యాత్ర చేపట్టారని తెలిపారు. రైతుల సంక్షమం కోసం సాగిస్తున్న ఆరోగ్య వ్యవసాయ ఉద్యమంగా ఆయన చెప్పారు. ఈ యాత్ర పరమ భక్తగ్రేసరుడు,( కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి నుంచి



ప్రారంభించనున్నట్లు తెలిపారు. 20 వ తేదిన విద్యాలయంలో పాతకాలపు సాంప్రాదాయపు వ్యవసాయ పరికరాలు ప్రదర్శన, ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషదాలైన దేశవాళీ 150 రకాల పప్పు దినుసులు, 12 రకాల వరి బియ్యం, 50 రకాల చేతి వృత్తుల కళారూపాల ప్రదర్శన, 250 రకాల ఔషధ మొక్కల ప్రదర్శన ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం భక్తరామదాసు ధ్యాన మందిరం వరకు పాదయాత్రతో వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు. ఈ యాత్ర లో అందరూ భాగస్వామ్యులై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో అర్చక సంఘం జిల్లా నాయకులు తుపురాణి మదుసూదనాచార్యులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

### నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులు నిరసన

**మహా దుమ్ముగూడెం:** సీనియర్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుండి మినహాయించాలని ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ పిలుపుమేరకు ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో అన్ని సంఘాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన విరమణ సమయంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, ఏటిఏ జిల్లా ఉపాధ్యక్షులు టి. వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. 2012కు ముందు నియమించ బడిన ఉపాధ్యాయులందరికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు అలానే విద్యారంగా చట్టాలను సవరించి సిపిఎస్ ను రద్దు చేయాలని కోరారు. మారుతున్న సమాజానికి టెక్నాలజీ అనుకూలంగా సిలబస్ రూపొందించి అమలు చేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని కోరారు ఫిబ్రవరి 5వ తారీఖున చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఉపాధ్యాయుడు కూడా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కారం సోమశేఖర్ పోలం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## నట్టల నివారణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, మహా:** జిల్లా లో ప్రభుత్వం చేపట్టిన గొర్రెల, మేకల కు నట్టల నివారణ కార్యక్రమం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, అనాసాగారం సొసైటీ అధ్యక్షుడు ఎడ్ల తిరపతిరావు సూచించారు. మండలం లోని అనాసాగారం లో మూగజీవాలకు నట్టల నివారణ కార్యక్రమం ను చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...పెంపకందారులు వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు వెంటనే అందించాలని కోరారు. పెంపంకందారులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీ ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చేపట్టిన నట్టల నివారణ కార్యక్రమం లో పెంపకందారులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా పశువైద్యాధికారుల సూచనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు, సంఘం ఉపాధ్యాక్షుడు నోముల వెంకటనారాయణ, కార్యదర్శి చిర్రా రాజు తదితరులు పాల్గొన్నారు.





## రోగి ప్రాణాలను కాపాడిన యశోదా హాస్పిటల్ వైద్యబృందం

**ఖమ్మం,మహా:** స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ మలకపేట యశోద హాస్పిటల్ కు చెందిన ఐతీ. సూరిశెట్టి భరత్ కుమార్ ( కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్) , డా. హరి కిషోర్ కామేపల్లి ( కన్సల్టెంట్ న్యూరో ఒ ఇంటర్వెంషనల్ రేడియోలోజిస్ట్ ) , .శ్రీనివాస్ చీదురా ( అసోసియేటెడ్ వైస్ ప్రెసిడెంట్ ) పాల్గొని మాట్లాడారు . ఖమ్మం ప్రాంతానికి చెందిన 46 సంవత్సరాల మహిళ 7నవంబర్ 2025తీవ్రమైన తలనొప్పి , వాంతులు , రెండు కళ్లలో మసక చూపు వంటి సమస్యలతో మలకపేట యశోద హాస్పిటల్ కి వచ్చారు . వెంటనే యశోద హాస్పిటల్ బృందం స్పందించి ఆమెకు ఎం ఆర్ ఐ బ్రెయిన్ చేయగా ద్వైపాక్షక సబ్ ఆరాక్నాయిడ్ హేమరేజ్ ఉన్నట్లు తేలింది . అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే యశోదా హాస్పిటల్కి రిఫర్ చేశారు . ఇక్కడ అత్యవసర పరీక్షలు నిర్వహించగా సిరిబ్రల్ ఆంజియోగ్రామ్లో ఎడమ ఏ సి ఏ ఏ 1 సిగ్మెంట్లో చిన్న పరిమాణం , విస్తృతమైన మెడ కలిగిన సాక్యులర్ అన్యూరిజం ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది . అన్యూరిజం డోమ్ ఇంఫరమెడియల్లీ మరియు ఆంటీరియర్లీ వైపు ఉండగా సంబంధిత సెగ్మెంట్లో ఎక్టసినా (డైస్ప్లాసిస్ సూచన) కనిపించింది . ఎడమ ఏ సి ఏ ఏ 1 మరియు ఏ 2 సెగ్మెంట్ లో మోడరేట్ వసూస్పాజం ఉన్నప్పటికీ డిస్టల్ పెర్ఫ్యూషన్ సక్రమంగా ఉంది . రోగికి టైపు 2 డైబెట్స్ మెల్లిటస్ , హైపరటెన్షన్ వంటి సహ వ్యాధులు ఉండటంతో కేసు అత్యంత క్లిష్టంగా పరిగణించబడింది. ఈ పరిస్థితి తక్షణ న్యూరో ఇంటర్వెన్షనల్ చికిత్స అవసరం . అందుబాటులో ఉన్న అత్యాధునిక న్యూరో సర్జరీ సదుపాయాలతో అనుభవజ్ఞులైన వైద్య బృందం మరియు తక్షణ అత్యవసర సేవలు అందించి రోగి ప్రాణాలను కాపడగలిగామని అన్నారు . ఇటువంటి అత్యంత క్లిష్టమైన బ్రెయిన్ అన్యూరిజం కేసులను కూడా విజయవంతంగా చికిత్స చేయగలుగుతున్నామని తెలిపారు.

## టీడీపీ బలోపేతానికి కృషి: వట్టం

**మణుగూరు టౌన్,మహా:** మండల కేంద్రంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ పినపాక నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పినపాక నియోజకవర్గ టీడీపీ అడ్ హక్ కమిటీ సభ్యులు వట్టం నారాయణ దొర మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే అసలైన బలం. స్థానికంగా టిడిపి మరింత బలోపేతం కావాలంటే, ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలి. ప్రతి గ్రామంలోనూ, ప్రతి బూత్ స్థాయిలోనూ టిడిపి శ్రేణులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు అలాగే భవిష్యత్తు టీడీపీ పార్టీ క్రియాశీలంగా ఎదుగుతుందని భరోసానిచ్చరు. ఈ నెల 23 తారీకు నుండి నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ దిమ్మెల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నియోజవర్గ మండల మాజీ అధ్యక్షులు దొడ్డి కిష్ట, సిరిశెట్టి కమలాకర్, తోట వెంకటేశ్వర్లు, పరమేష్ మాజీ సర్పంచ్ బచ్చల భారతి మాజీ రాష్ట్ర ఎస్ టీ సెల్ కార్యదర్శి పాయం లక్ష్మ నారాయణ టౌన్ అధ్యక్షులు పూర్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి బోళ్ళ ఆంజనేయులు పట్టణ కోశాధికారి ముసునూరి చందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి మద్దెల భద్రయ్య, పార్టీ సీనియర్ నేతలు యార్లగడ్డ రాజా, ముమ్మినేని సత్యనారాయణ, వాసు, భాస్కర్, చావా రామారావు, చావా శ్రీదేవీ, ఖముర్నిష బేగం దర్పునేని హరి, బచ్చల సుమేష్ తదితరులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# కారేపల్లి జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

## ప్రమాదమా... భీమా కోసమా..?

## జిన్నింగ్ మిల్లు ప్రమాదంపై పలు అనుమానాలు

- సిసిఐ బయ్యర్, మిల్లు యజమాని కుమ్మక్కై చేశారా?
- ఉన్నత స్థాయి విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి..



**కారేపల్లి, మహా:** ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మ ప్రియా కోటిక్స్ జిన్నింగ్ మిల్లులో శుక్రవారం అగ్నిప్రమాదం జరిగింది. జిన్నింగ్ చేసే మిషన్ల వద్ద నుంచి ప్రమాదం జరిగి పత్తి కాలుతుండటంతో గమనించిన సిబ్బంది అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేశారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేశారు. ప్రమాదంలో సీసీఐ కి చెందిన పత్తి కొంత వరకు కాలిపోయింది. మిల్లులో 30 కి పైగా పత్తి జిన్నింగ్ చేసే మిషన్లకు మంటలు అంటుకొన్నాయి.

### ప్రమాదంపై అనేక అనుమానాలు...

జింగ్ మిల్లు అగ్నిప్రమాదంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిన్నింగ్ చేసే మిషన్ల వద్దనే మంటలు రావడం అది కూడా మొత్తం మిషన్లు అంటుకోవడంపై అనుమానాలకు దారి తీస్తున్నాయి. ప్రమాదవశాత్తు జరిగిందా? ఇన్సూరెన్స్ కోసం పథకం ప్రకారం చేశారా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.

### సీసీఐ తీరులోను అనుమానాలు...

కారేపల్లి లోని లక్ష్మ ప్రియ కోటక్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సిసిఐ పత్తి కొనుగోలు ప్రారంభం నుంచే ఇక్కడ అధికారులు అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మామూలు తీసుకొని పనికిరాని పత్తిని కూడా పాసింగ్ చేశారనే ఆరోపణలు వచ్చాయి. కష్టపడి పండించిన రైతు మిల్లు వద్దకు వస్తే నాన్న కొర్రీలు పెట్టి ఇబ్బంది పెట్టే సిసిఐ అధికారులు దళారులు, వ్యాపారులు తెచ్చే పనికిరాని పత్తిని కూడా ఎలా కొనుగోలు చేశారనే దానిపై కారేపల్లి లో బహిరంగంగానే చర్చ జరుగుతుంది.

### పాతికేళ్ల క్రితం కారేపల్లిలో ఇదే జరిగింది...

మండల కేంద్రమైన కారేపల్లిలో 1995 లోనే ఒక జిన్నింగ్ మిల్లు నిర్మించారు. అది 2000 సంవత్సరంలో అగ్ని ప్రమాదానికి గురైంది. అది కూడా బూటకపు అగ్నిప్రమాదమే. కేవలం ఇన్సూరెన్స్ కోసమే ఆనాడు అప్పటి జిన్నింగ్ మిల్ యజమాని కొందరు రాజకీయ నాయకులు కలిసి దాన్ని అగ్ని ప్రమాదంగా సృష్టించి భారీగా ఇన్సూరెన్స్ డబ్బులు కాచేశారు. అంతటితోనే మిల్లు కార్యకలాపాలు నిలిచిపోయాయి. అప్పట్లో మిల్లుకు రుణం ఇచ్చిన బ్యాంకు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని వేలంపాట కూడా వేసింది. పాతికేళ్ల తర్వాత అదే తరహాలో పునరావృతమైందని మండల వాసులంతా బహిరంగంగానే చర్చించు కుంటున్నారు. ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిఘా వ్యవస్థ కూడా ఆదిశగా విచారణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



### మిల్లు యాజమాని, బయ్యర్ కుమ్మకయ్యారా?

కారేపల్లిలోని జిన్నింగ్ మిల్లుకు ఇన్సూరెన్స్ ఉండటం, సిసిఐ కొనుగోలు కేంద్రానికి కూడా ఇన్సూరెన్స్ ఉండడం తో మిల్లు యజమాని సీసీఐ బయ్యర్ కుమ్మక్కై పథకం ప్రకారం అగ్ని ప్రమాదాన్ని సృష్టించారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జిన్నింగ్ మిల్లు బ్యాంకు లోన్ లో ఉండటం , సిసి అధికారులు ఆది నుంచే కొనుగోళ్ళలో అనేక అక్రమాలకు పాల్పడటం తో పాటు అనేక విషయాలను క్రోడీకరిస్తే ఈ సంఘటనపై భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## బ్రహ్మయ్యను పరామర్శించిన పలువురు నేతలు



**నేలకొండపల్లి, మహా:** ఇటీవల మాతృవియోగం కు గురైన బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య ను శుక్రవారం పలువురు పరామర్శిం చారు. మండలంలోని ముజ్జుగూడెం తన నివాసం కు వెళ్లి మృతురాలు అచ్చమ్మ చిత్ర పటం కు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యుల ప్రగాడ సానుభూ తిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు రావెళ్ల కృష్ణారావు, చిత్తూరు శ్రీను. మాదాసు శ్రీనివాసరావు, పాగర్తి సుధాకర్, కడియాల నరేష్ తదితరులు ఉన్నారు.

## చైనీస్ మంజాతో పతంగులు ఎగురవేస్తే కఠినచర్యలు




**చర్ల, మహా:** మండల వ్యాప్తంగా నిషేధిత చైనీస్ మాంజ విక్రయిం చిన, ఎవరైనా పతంగులు ఎగుర వేసిన వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని చర్ల సీఐ రాజువర్మ హెచ్చ రించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అత్యంత ప్రమాద కరమైన చైనీస్ మాంజ తో పతంగులు ఎగురవేయడం వల్ల ఆ మంజా తాకి వ్యక్తులు మరణించడం జరుగుతుంది కాబట్టి మండలంలో వ్యాపారస్తులు, అదేవిధంగా తల్లితండ్రులు పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకొని మా దగ్గర చైనా మాంజా పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ సూచించారు. సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి అని కోరారు.

## గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి



**పినపాక,మహా:** గ్రామస్థాయిలో సీపీఎం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి సభ్యుడు పని చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధి ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో సిపిఎం మండల కమిటీ సభ్యులు , శాఖ కార్యదర్శిల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ శాఖ అధ్యక్షులు మడివి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిమ్మల వెంకన్న మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను గుర్తించి, వాటిపై నిరంతర పోరాటాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, ఉపాధి, ఆరోగ్యం వంటి సమస్యలు గ్రామాల్లో తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలపై పెరుగుతున్న ధరల భారంతో పేద, మధ్యతరగతి వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు. రైతులు పంటలకు గిట్టుబాటు ధరలు లేక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, వ్యవసాయ రంగాన్ని ఆదుకునే విధానాలు ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఉపాధి అవకాశాలు లేక యువత వలస బాట పట్టాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో సిపిఎం శ్రేణులు ప్రజల మధ్య ఉండి సమస్యలపై ఉద్యమాలకు నాయకత్వం వహించాలని సూచించారు. గ్రామ శాఖలను చురుకుగా నిర్వహిస్తూ, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను తన సమస్యగా తీసుకుని పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో విస్తృతంగా తీసుకెళ్లి, ప్రజల్లో చైతన్యం పెంచాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, కార్యదర్శివర్గ సభ్యులు దడిగల వెంకన్న, కల్తి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో సుపరిపాలన అందించాలి

## సంక్షమ పథకాలు ఇంటింటికీ చేరాలి

- సీతారామ ప్రాజెక్టు ద్వారా ఐదు మండలాలకు సాగునీరు
- నూతన సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన సభలో వెల్లడి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఇల్లెందు,మహా : అభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు సుపరిపాలన అందిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని సింగరేణి పాఠశాల క్రీడా ప్రాంగణంలో నియోజకవర్గ పరిధిలో నూతనంగా గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులకు నిర్వహించిన ఘన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

### ఇంటింటికీ సంక్షమం సర్పంచులదే

మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో అందించిన సుపరిపాలన, అమలు చేస్తున్న సంక్షమ పథకా లను చూసి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో 69 శాతం విజయాన్ని అందించారని స్పష్టం చేశారు. “సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలి. ఇందులో సర్పంచులు కీలక పాత్ర పోషించి, పథకాలను ఇంటింటికీ చేర్చాలి” అని సూచించారు.

### త్వరలోనే మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ అధైర్యపడొద్దని, మరో మూడు విడతల్లో అర్హులైన వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఆయన.. డ్వాక్రా రుణాల మాఫీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు గుర్తుచేశారు.

### నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత



ఇల్లెందు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సాగు, తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పొంగులేటి తెలిపారు. “సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందిస్తాం. దీని కోసం వచ్చే బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయిస్తాం” అని ప్రకటించారు. రాబోయే మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఉత్సాహంతో కార్యకర్తలు సత్తా చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## రవాణా మాస ఉత్సవాల సందర్భంగా ర్యాలీ

**ఖమ్మం,మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవాణా మాసోత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా రవాణా శాఖ కార్యాలయం నుండి కొత్త మున్సిపాలిటీ వరకు పాదయాత్రగా వెళ్తూ వాహనదారులకు నినాదాలు ఇస్తూ ప్రజలకు హెల్మెట్ ధరించి, సీటు బెల్టు పెట్టుకోవాలని ,మైనర్లకి వాహనాలు ఇవ్వరాదని, అతివేగంగా వాహనాలు నడప రాదని ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆర్టిఏ ఏవో సుధాకర్ ,స్టాఫ్ సీనియర్ అసిస్టెంట్ రత్నరాజు, సీతారాములు , విజయలక్ష్మి , కానిస్టేబుల్ రమేష్ , సరిత , ప్రసన్న, నీచాలా ,ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు జిల్లా ఉపేందర్ , కార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నాయకులు మస్తాన్, మధు , ట్రాక్టర్స్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు రాందాస్, ఆటో యూనియన్ నాయకులు లక్ష్మణ్ ,ఉపేందర్, భాస్కర్ నాయకులు పాల్గొన్నారు




## ఉపాధి కూలీలకు అన్యాయం జరగదు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తుంటే ప్రతిపక్షల వారు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం లక్ష్మదేవిపల్లి మండల పరిధిలో



ఉన్న బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి పథకంపై ఇటీవల నరేంద్ర మోడీ కొత్త బిల్లును తీసుకురావడం జరిగిందన్నారు. ఈ బిల్లుతో కార్మికులకు మేలు జరుగుతుంది తప్ప ఎలాంటి అన్యాయం జరగదని స్పష్టం చేశారు. క్షత్రస్థాయిలో ఉపాధి పెంపొందించడం కోసం కల్పించినటువంటి బిల్లు గతంలో వంద రోజులు ఉన్న టువంటి పని దినాలను 125 రోజులకు పెంచుతూ ఈ చట్టం రూపకల్పన చేయడం జరిగిందన్నారు. నిర్ణీత సమయంలో పని కల్పించ నప్పుడు నిరుద్యోగ భత్యం అందించే నిబంధనను మరింత బలోపేతం చేశారన్నారు. వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తే అదనపు పరిహారం చెల్లించే నిబంధన కూడా ఉందన్నారు. గ్రామ పంచాయతీ గ్రామ సభ స్వయంగా తమ గ్రామానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసి గ్రామంలో ఎలాంటి పనులు చేపట్టాలో నిర్ణయిస్తారన్నారు. కుటుంబాల నమోదు ఉపాధి హామీ కార్డుల జారీ పని కోసం దరఖాస్తుల స్వీకరణ పథకాలను రూపొందించటం వంటి బాధ్యతలన్నీ గ్రామ పంచాయతీలపైనే ఉంటాయని పేర్కొన్నారు. ఈ చట్టం కింద కనీసం 50 శాతం పనులను నేరుగా గ్రామ పంచాయతీల ద్వారా అమలు చేస్తారని ఇది స్థానికులకు పని కల్పిస్తుందన్నారు. గ్రామం స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్య రవి నాయక్, లక్ష్మదేవిపల్లి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్, చుంచుపల్లి మండల అధ్యక్షులు బలగం శ్రీధర్, బూర్గంపాడు మండల అధ్యక్షుడు సాయి శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు గొడుగు శ్రీధర్, జల్లారపు శ్రీనివాస్, కొత్తగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శి గుంపుల మహేష్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమ పథకాలు వరం

- అర్హులకు రూ.22.20కోట్ల సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ
- అభివృద్ధి సంక్షేమానికి సమప్రాధాన్యతనిస్తున్నాం
- పేదల ఆర్థికభారాన్ని మోయడం అభినందనీయం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పేదవర్గాలకు మునుపెన్నడూ లేనివిధంగా పెద్దమొత్తంలో సంక్షేమ పథకాల డబ్బులు మంజూరు కావడంతో కొత్తగూడెం నియోజకవర్గంలో సంక్షేమ సంబురం నెలకొంది. కల్యాణలక్ష్మి-షాదీ ముబారక్ పథకంలో 201మంది లబ్దిదారులకు మంజూరైన రూ.2.12కోట్ల విలువైన చెక్కులు, అదేవిధంగా చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ పథకంలో 50 మందికి మంజూరైన రూ.20.70లక్షల విలువైన చెక్కులను కొత్తగూడెం క్లబ్బులు జరిగిన కార్యక్రమంలో శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రజాసంక్షేమ పథకాలకు సమప్రాధాన్యత నిస్తుంన్నామని పార్టీలకతీతంగా ప్రతిపేదకుటుంబానికి సంక్షేమ పథకాలు అభివృద్ధిఫలాలు అందిస్తున్నామన్నారు. పేదకుటుంబాల ఆర్థికాభిరాన్ని తీర్చేందుకు ప్రభుత్వం సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేయడం అభినందనీయమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు చేరవేయడమే తన బాధ్యతని, ముఖ్యంగా ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణ లక్ష్మి పథకం ఆర్థిక భరోసానిస్తుండగా ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలుచేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవడం ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు పూర్తినమ్మకాన్ని కలిగించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, డిప్యూటీ కలెక్టర్ పానెం కృష్ణ, తహసీల్దార్లు వనం కృష్ణ ప్రసాద్, తహసీల్దార్ దారా ప్రసాద్, సర్పంచులు, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి

**ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.. 25 మందికి రూ.7,65,000 లక్షల చెక్కులు పంపిణీ**

**భద్రాద్రి బ్యూరో, మహా:** పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని పేద కుటుంబాలు దరఖాస్తు చేసిన వెంటనే సీఎం నిధులు మంజూరు చేస్తున్నామని పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సాయం మంజూరు అవుతుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య సేవలు పొందిన పేద మధ్యతరగతి ప్రజానీకాన్ని ఆదుకునేందుకు ఎంపీ ఆర్ఆర్ఆర్ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ



నిధి( సీఎంఆర్ఎఫ్) 25 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.7,65,000 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను విద్యానగర్ కాలనీలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవీ ప్రసన్న తదితరులుతో కలిసి శుక్రవారం ఎంపీ రఘురాం రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరేలా, ఆరోగ్య భరోసా లభించేలా కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వంద శాతం నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి తుమ్మల

- సాగునీటి లక్ష్యంతో సీతారామ పనులపై ప్రత్యేక దృష్టి
- గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు భరోసా
- ౦తులకు వంద శాతం నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- 1989లో అశ్వారావుపేటలో వ్యవసాయ కళాశాల స్థాపన
- 254 ఎకరాల్లో విస్తరించిన అగ్రికల్చర్ కాలేజ్
- 35 ఏళ్లలో 2500 మందికి పైగా అగ్రీ బీ.ఎస్సీ పట్టభద్రులు
- 30 మంది విద్యార్థులతో ప్రారంభమై ప్రస్తుతం ఒక్కో బ్యాచ్‌కు 450 మంది





**అశ్వారావుపేట,మహా:** అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన రైతు మేళా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొని రైతులకు ప్రభుత్వ వ్యవసాయ విధానాలు, పథకాలను వివరించారు. 35 సంవత్సరాల క్రితం మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన అశ్వారావుపేటలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయాలనే దూరదృష్టితో నాటి ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేసిన ప్రతిపాదనకు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆమోదం తెలపడంతో 1989లో అశ్వారావుపేట అగ్రికల్చర్ కాలేజ్ ప్రారంభమైంది. ప్రభుత్వ భూములు విస్తారంగా ఉండటం, ఉద్యాన పంటలకు అనుకూల వాతావరణం ఉండటంతో విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించేందుకు అశ్వారావుపేట అనువైన ప్రాంతంగా రూపుదిద్దుకుంది. 254 ఎకరాల్లో ఏర్పాటైన ఈ కళాశాల తరగతి గదితో పాటు పొలాల్లో కూడా విద్యనందించే విధానంతో ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రారంభంలో కేవలం 30 మంది విద్యార్థులతో అగ్రీ బీ.ఎస్సీ కోర్సు ప్రారంభమై, ప్రస్తుతం ఒక్కో బ్యాచ్‌కు 450 మంది విద్యార్థులు చదువుతున్నారు. నాలుగు బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు ప్రస్తుతం కళాశాలలో ఉన్నారు. 18 మంది శాశ్వత అధ్యాపకులు, 6 మంది ఒప్పంద అధ్యాపకులు విద్యాబోధన అందిస్తున్నారు. ఇప్పటివరకు 2500 మందికి పైగా విద్యార్థులు ఇక్కడి నుంచి అగ్రీ బీ.ఎస్సీ పూర్తి చేశారు. వ్యవసాయ విద్య ద్వారా వేలాది రైతు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన అశ్వారావుపేట అగ్రికల్చర్ కాలేజ్, మంత్రి తుమ్మల నాగేశ్వరావు దూరదృష్టికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. కళాశాల వల్ల అశ్వారావుపేట ఖ్యాతి రాష్ట్ర స్థాయిలోనే కాదు, జాతీయ స్థాయిలోనూ విస్తరిస్తోందని రైతులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

### హార్టికల్చర్ హబ్‌గా అశ్వారావుపేట..

అశ్వారావుపేట ప్రాంతం ఆయిల్ పామ్, కొబ్బరి, కోకో, వక్క, అరటి, బొప్పాయి, జామ, పూల తోటల సాగుకు కేంద్రంగా మారింది. చుట్టుపక్కల ఉన్న ఉద్యాన తోటలు విద్యార్థులకు ప్రత్యక్ష క్షేత్ర అధ్యయనానికి ఉపయోగపడుతున్నాయి. తరగతిలో నేర్చుకున్న పాఠాలను పొలాల్లో అమలు చేసే అవకాశం ఈ ప్రాంతంలో ఉందని విద్యార్థులు చెబుతున్నారు.

### వ్యవసాయ విద్యకు పునాది వేసిన తుమ్మల దూరదృష్టి

రైతుబిడ్డగా వ్యవసాయంపై ప్రత్యేక మమకారం కలిగిన తుమ్మల నాగేశ్వరావు, పంటలకు కూడా వైద్యులు అవసరమనే భావనతో వ్యవసాయ విద్య ప్రాధాన్యతను అప్పుడే గుర్తించారు. ఆధునిక సాగు పద్ధతులు, మేలు రకాలు, చీడపీడల నియంత్రణ, అధిక దిగుబడుల కోసం వ్యవసాయ పట్టభద్రులు అవసరమని నమ్మి కళాశాల ఏర్పాటుకు పట్టుదలతో కృషి చేశారు. ఎన్టీఆర్ పాలనలో ప్రారంభమైన ఈ కళాశాల అభివృద్ధి ప్రయాణం, తరువాత చంద్రబాబు పాలనలో, కేసీఆర్ పాలనలో కొనసాగి, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మరింత బలోపేతం అవుతోంది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్, పోలీస్ కమిషనర్ రోహిత్ రాజ్, ఉన్నత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి తుమ్మల నాగేశ్వరావు వ్యాఖ్యలు

సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకే ఇరిగేషన్ శాఖ మంత్రిని అశ్వారావుపేటకు ఆహ్వానించామని తెలిపారు. ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే తన జీవిత లక్ష్యమని అన్నారు. అశ్వారావుపేట రైతులు దేశంలోనే అరుదైన విధంగా అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నారని, రైతులు పచ్చగా ఉంటేనే ప్రభుత్వాలు పచ్చగా ఉంటాయని వ్యాఖ్యానించారు. ప్రకృతి వ్యవసాయం, ఆయిల్ పామ్ సాగులో తెలంగాణను దేశంలో ముందుండేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

### జారే ఆదినారాయణ వ్యాఖ్యలు

**అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ, వ్యవసాయ కళాశాల వల్ల ఈ ప్రాంతానికి విద్యా, ఆర్థిక అభివృద్ధి కలిగిందని తెలిపారు. రైతులు, విద్యార్థులు ఆధునిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే కేంద్రంగా ఈ కళాశాల మారిందన్నారు. వ్యవసాయ పరిశోధనలు, శిక్షణ మరింత విస్తరించేలా ప్రభుత్వం సహకారం అందిస్తుందని, అశ్వారావుపేటను వ్యవసాయ విద్యకు మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.**

# సిపిఐ జాతీయ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు



**మహా, చర్ల:** ఈనెల 18న ఖమ్మంలో జరుగు సిపిఐ జాతీయ శత వార్షికోత్సవ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు కోరారు. శుక్రవారం మండలంలోని తిప్పాపురంలో గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల జనవరి 18న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షణాది రాష్ట్రాల నుంచి లక్షలాదిమంది ప్రజలు హాజరుకానునట్లు తెలిపారు వందేళ్ల. సి పి ఐ సమర చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు, సమరశీల రాజకీయ పరిస్థితులు మతోన్మాద ప్రమాదం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోనికులను చేసేందుకు ఈ ఉత్సవాల బహిరంగ సభ దోహదపడుతుందన్నారు. ఎస్ ఆర్,బీ జీ ఎన్ ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి 5.లక్షల మంది సిపిఐ నాయకులు ప్రజలు ,40కమ్యూనిస్టు దేశాల నుండి ప్రతినిధులుహాజరు అవుతున్నట్లు తెలిపారు. జనవరి 19 నుండి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్ హాల్లో జరుగుతాయన్నారు 18న బహిరంగ సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15 వేల జనసేన హెడ్సెట్ వాలంటరీ కార్యకర్తలు చేస్తారని వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయావృత్తుల వేషధారణలతో పాల్గొంటారని తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18 జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ఆయన తెలిపారు జీవి జాతాలు పోస్టర్లు కరపత్రాలు ద్వారా ప్రచారం జరిగిందన్నారు 20న జాతీయ స్థాయి సెమినార్ ఖమ్మంలో ఖమ్మంలో నిర్వహించడం జరుగుతుందని. ఈ సెమినార్ కు. అన్ని వామపక్ష జాతీయ నాయకులు హాజరవుతారని తెలిపారు.సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి. డీ. రాజా. సిపిఎం జాతీయ కార్యదర్శి. ఎం ఏ. బేబీ. వామపక్షల నేతలు దీపాంకర్ భట్టాచార్య తదితరులు హాజరుకానున్నారు అని ఆయన తెలిపారు. భారతదేశంలో వామపక్ష ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై జాతీయస్థాయి సెమినార్ జరగనుంది అన్నారు . ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ మండల కార్యదర్శి నూప పోతయ్య సహాయ కార్యదర్శులు కోటి. ముత్యాలరావు. సీనియర్ నాయకులు మండల కార్యవర్గ సభ్యులు. నూప. తిరుపతిరావు. పాలంచ రామారావు. పాలెం సత్యనారాయణ. కోడి రెక్కల రాజారావు. తిప్పాపురం సర్పంచ్. నూప. సునీత. నూప.రాము. పద్దం సింగయ్య. లక్ష్మణ్. రాజు. శంకర్. గంగయ్య. తదితరులు పాల్గొన్నారు.



## నర్సాపురం జిపిలో నర్సరీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**జూలూరుపాడు, మహా:** మండల పరిధి పడమట నర్సాపురం గ్రామ పంచాయతీలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నర్సరీ బ్యాగ్ ఫిల్లింగ్ పనులను గ్రామ సర్పంచ్ సంఘం లక్ష్మ కుమారి, వైస్ సర్పంచ్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ తో కలసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి హారిక, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వార్డు సభ్యులు సుహాసిని, నాగమణి, మమత, రామాలయ కమిటీ చైర్మన్ లేళ్ళ అప్పిరెడ్డి, గ్రామస్తులు వెలగా తిరుపతిరావు, తెల్లబోయిన మల్లికార్జున రావు, పుప్పాల శ్రీనివాసరావు, లేళ్ళ నవీన్ రెడ్డి, సంఘం చిన్నరాజు, పాతిని సత్యం, బూరం రమేష్ తోపాటు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.





























## గిరిజన ప్రాంతంలో జాతీయ కబడ్డీ పోటీలు గర్వకారణం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**పినపాక,మహా:** కొత్తగూడెం జిల్లాలో నిర్వహిస్తున్న 69వ రా+ఖీ అండర్--17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలలో భాగంగా శుక్రవారం మూడో రోజు ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు జరిగాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన జట్లు హెూరాహెూరీగా తలపడగా, క్రీడలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.మూడో రోజు క్రీడల్లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జాతీయ కబడ్డీ పోటీలను వీక్షంచేందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో మంత్రికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్తో కలిసి కబడ్డీ పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, “కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం క్రీడాకారుల జీవితంలో కీలకమైన మలుపు. గెలుపు, ఓటమి రెండింటినీ సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి” అని సూచించారు. అలాగే, “మారుమూల గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఈ నెల 7వ తేదీన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి జాతీయస్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా ప్రారంభించడం గర్వకారణం. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 32 రాష్ట్రాల నుంచి 384 మంది క్రీడాకారులు, 74 మంది కోచ్‌లు, జడ్జీలు పాల్గొనడం ఈ పోటీల ప్రాధాన్యతను చాటుతోంది” అని మంత్రి తెలిపారు. ఈ పోటీలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగాన్ని, క్రీడా శాఖ అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ , “పినపాక నియోజకవర్గంలోని ఏడూళ్ల బయ్యారం వంటి మారుమూల గిరిజన ప్రాంతంలో జాతీయస్థాయి క్రీడా పోటీల నిర్వహణ ఒక చారిత్రక ఘట్టం. ఈ పోటీల ద్వారా గ్రామీణ, గిరిజన యువతలో క్రీడలపై ఆసక్తి పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం వల్లే ఇలాంటి జాతీయస్థాయి పోటీలు మన ప్రాంతానికి వచ్చాయి” అని తెలిపారు. అలాగే, “ఈ కబడ్డీ పోటీలు స్థానిక యువతకు స్ఫూర్తిగా నిలిచి, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచే క్రీడాకారులు ఈ ప్రాంతం నుంచి ఎదుగుతారని ఆశిస్తున్నాను” అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో మెహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, విద్యాశాఖ అధికారి నాగలక్ష్మ, సర్పంచ్ చందర్రావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్

**భద్రాద్రి బ్యూరో, మహా:** తెలంగాణ వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ గా గెలిచిందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం ప్రకృతి సహజ వ్యవసాయ విధానాల అమలుకు అశ్వారావుపేటను కేంద్రంగా చేసుకొని శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో భారీ నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని పథకాలను ప్రారంభించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయం రెండూ రైతులకు అత్యంత ఉపయోగకరమైన పథకాలన్నారు. గతంలో నిలిచిపోయిన యాంత్రీకరణ పథకాలను పునఃప్రారంభించి 50 శాతం సబ్సిడీతో రైతులకు యంత్ర పరికరాలు అందించడం శుభపరిణామమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.31 లక్షల మంది రైతులకు రూ.101 కోట్ల వ్యయంతో వ్యవసాయ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో నాచురల్, ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వరి ఉత్పత్తిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఈ సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందన్నారు. వరి కొనుగోలులో 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంతో పాటు బోనస్ కూడా అందజేస్తున్నామని చెప్పారు

**వ్యవసాయం అభివృద్ధి పైనే ప్రధాన దృష్టి..**

వ్యవసాయం అభివృద్ధి పైనే ప్రధాన దృష్టి సారించినట్లుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ మంజూరుతో సుమారు 35 సంవత్సరాల క్రితం స్థాపించిన అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల దేశ విదేశాల్లో నిపుణులను తయారు చేస్తున్న ప్రతిష్టాత్మక సంస్థగా ఎదిగిందన్నారు. ఈ కళాశాల అభివృద్ధికి వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రూ.8 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ కళాశాల కంటే మిన్నగా అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏ పంట వేసినా పండించే సామర్థ్యం ఉన్న రైతులు ఉన్నారని ప్రశంసించారు. ఆయిల్‌పామ్ సాగులో కోకో, మిరియాలు, జాజి వంటి అనుబంధ పంటలను కూడా రైతులు విజయవంతంగా సాగు చేస్తున్నారని తెలిపారు. గిరిజన రైతులు అధికంగా ఉన్న ఈ



జిల్లాలో గోదావరి జలాలతో పాటు అధిక ఆదాయం ఇచ్చే ఆధునిక పంటలను సాగు చేసి జిల్లా తెలంగాణకే కాకుండా దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారని, చిన్న, సన్నకారు, గిరిజన, బీసీ రైతుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చొరవతో 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 2047 నాటికి వ్యవసాయ రంగం ద్వారా 400 బిలియన్ డాలర్ల ఆదాయం సాధించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, పీజేటీఎస్ ఏయూ, కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీలు జానయ్య, రాజిరెడ్డి, టీజీ ఆయిల్ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వ్యవసాయశాఖ ప్రధాన కార్య దర్శి సురేంద్రమోహన్, వ్యవసాయశాఖ సంచాల కులు గోపి, ఉద్యానశాఖ సంచాలకులు, టీజీ ఆయి ల్ఫెడ్ ఎండీ ఎండీ శ్రీమతి యాస్మిన్బాషా హాజరు అయ్యారు. సమావేశంలో టీజీ ఆయిల్డ్ బోర్డు సభ్యుడు ఆలపాటి రామచంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథి  మండల విద్యాశాఖ అధికారి యదుసింహారాజు, భద్రాచలం జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ రాజశ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల నందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి, రెండవ, మూడవ, నాలుగవ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, కార్యదర్శి పొదిలా పుల్లయ్య ,సహ కార్యదర్శి ఓరుగంటి సురేష్ కుమార్ ,కోదుమూరి లక్ష్మ సునీత, గుంటుపల్లి స్వప్న , కళ్యాణి, ప్రదానా చార్యులు రెడ్డి నాగమల్లేశ్వరి, ఆచా ర్యబృందం,కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇకమీదట అన్ని ఆడదూడలే పుడతాయి

**బూర్గంపహాడ్ మహా:** పశువైద్య, పశు సంవర్ధక శాఖ, డి ఎల్ డి ఏ వైరా వారి సంయుక్త ఆధ్వర్యంలో సారపాక పశు వైద్యశాల అధికారి డాక్టర్ బాలకృష్ణ అధ్యక్షతన శు క్రవారం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామాలలో ఉచిత గర్భ గర్భకోశ వ్యాధుల పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి



సర్పంచ్ బానోత్ సరోజ,ఉప సర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.రైతులందరూ ఈ పశు వైద్య శిబిరాన్ని  సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొత్తం 35 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స నిర్వహించారు. 140 మేకలకు నట్టల నివారణ మందు, పలు రకాల వ్యాధులకు చికిత్స చేశారు.ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ గ్రామ ప్రజలకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. కృత్రిమ గర్భ ద్వారణ ద్వారా కేవలం ఆడదూడలు మాత్రమే పుట్టేటువంటి వీర్య నాలికలు 150 రూపాయలకే అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకన్నబాబు, పశువైద్యశాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మకు మొక్కుబడి చెల్లించిన అద్దంకి రాము

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామంలో సుందరయ్య నగర్ లో వెలసిన కట్ట మైసమ్మ తల్లి ఆలయంలో సర్పంచ్ అభ్యర్థిగా కిషోర్ శివరాం నాయక్ గెలుపుకై తనపంతు ప్రచారం చేసి సర్పంచ్ గా  గెలిచినందుకుగాను ఆలయం వద్ద అద్దంకి రాము శుక్రవారం మొక్కుబడి చెల్లించుకున్నారు .సారపాక మేజర్ గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి 3013 ఓట్ల మెజారిటీతో గెలుపొందినందుకు, యువ సర్పంచ్ మీద ఉన్న అభిమానం తో కట్ట మైసమ్మకు ఆ రోజున మొక్కిన మొక్కుబడిని ఆ అమ్మవారికి చెల్లించుకొని సుమారు అమ్మవారి దేవాలయం వద్ద 800 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉపసర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు హాజరయ్యారు ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించారు.పలు సంఘాల నాయకులు సుందరయ్య నగర్ కాలనీ గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్‌ను ఘనంగా సన్మానించిన మంత్రి పొంగులేటి

**బూర్గంపాడు, మహా:** పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్ష సర్పంచ్ ల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ బంపర్ మెజారిటీ తో విజయం సాధించిన సర్పంచ్ గూగులోత్ కిషోర్ శివరాం నాయక్ నూతన వస్త్రాలు ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు దుర్గంపూడి కృష్ణారెడ్డి పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## బ్రిలియంట్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

**కారేపల్లి, మహా:** కారేపల్లి బ్రిలియంట్ స్కూల్ శుక్రవారం సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నారు. చిన్నారులు వేసిన రంగురంగుల ముగ్గులు, విద్యార్థినులు ప్రదర్శించిన సంప్రదాయ నఅత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈసందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ 'మన భారతీయ సంప్రదాయాలు, సంసఅ?కతి, పండుగల ప్రాముఖ్యతను చిన్న వయసులోనే పిల్లలకు తెలియజేయాల్సి అవసరం ఉందన్నారు. సంక్రాంతి వంటి పండుగలు కుటుంబ విలువలు, ఐక్యతను నేర్పుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, సరోజ, నరేష్, జ్యోతి, ఉమారాణి, మౌనిక, ముస్తాస్ పాల్గొన్నారు.

# కారేపల్లి జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం





**కారేపల్లి, మహా:** కారేపల్లి శ్రీలక్ష్మ కోటెక్స్ జిన్నింగ్ మిల్లులో శుక్రవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సీసీఐ కొనుగోలు కేంద్రం గా నిర్వహిస్తున్న జిన్నింగ్ మిల్లు మిషనరి నుండి మంటలు లేచి పత్తికి అంటుకోవటంతో జిన్నింగ్ మిల్లు ప్రాంతం దట్టమైన పొగ కమ్మింది. మిల్లులో నిల్వ ఉన్న వేయి క్వింటాళ రాశి కి అంటుకోవటంతో మిల్లులో పనిచేస్తున్న వర్కర్లు, పత్తి అమ్మటానికి వచ్చిన రైతులు భయాం దోళనతో ఉరుకులుపరుగులు పెట్టారు. తేరుకున్న వర్కర్లు, సిబ్బంది పైపులతో నీళ్లు కొట్టి మంటలను అదుపులోకి తేచ్చే ప్రయత్నం చేస్తూ ఫైరింజన్‌కు సమాచారం ఇచ్చారు. ఇల్లంధు నుండి ఫైరింజన్ కారేపల్లికి చేరుకోని 2 గంటల సేపు కష్టించి మంటలను అదుపులోకి తెచ్చింది. జిల్లింగ్ మిల్ లిన్ట్ క్లీనర్‌లో రాయి వంటి వస్తువు రాసుకోని నిప్పు రవ్వలు వచ్చి కన్వేయర్ బెల్ట్ వద్ద పత్తికి అంటుకోవటంతో ప్రమాదం జరిగి ఉంటుందని మిల్లు యజమాని మిల్లు యాజమాని రాహుల్ తెలిపారు. ఈ ప్రమాదంలో 20 క్వింటాళ్ల పత్తి దగ్ధమైనట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్‌లోని మిషనరీ బెల్టుల వద్ద పొగవస్తుండటంతో పసిగట్టిన సిబ్బంది అదపు చేయటంతో అక్కడ ఉన్న రూ.కోటి విలువైన పత్తిబేళ్లు , పత్తి గింజలకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది.

### జిన్నింగ్ మిల్లును పరిశీలించిన సీసీఐ అధికారి

అగ్నిప్రమాదం జరిగిన జిన్నింగ్ మిల్లులు సీసీఐ అధికారి గురురాజ్ కులకర్ణి పరిశీలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఆయన మిల్లుకు చేరుకోని సంఘటన వివరాలను తెలుకున్నారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిబ్బంది అప్రమత్తం కావటంతో పెద్దప్రమాదం తప్పిందన్నారు. ఆయన వెంట ఏఎంసీ కార్యదర్శి నరేష్‌కుమార్ ఉన్నారు.







## పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు

**జూలూరుపాడు, మహా:** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వినోబానగర్, అనంతారం, జూలూరుపాడు, పడమట నర్సాపురం ప్రభుత్వ పాఠశాలలతో పాటు, నర్సాపురం లోని వశిష్ట విద్యా మందిర్ లో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలు, పతంగుల ఆటలు, ముగ్గుల పోటీలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధుల ఆటపాటలతో సంక్రాంతి సంబురాలు అంబురాన్ని అంటాయి. అనంతరం విజేతలకు ప్రజా ప్రతినిధులతో కలిసి ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పండుగ సెలవులను విద్యార్థులు కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని, సెలవులను వృధా చేయకుండా పాఠాలను చదువుకోవాలని కోరారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, పడమట నర్సాపురం సర్పంచ్ సంఘం లక్ష్మకుమారి, అనంతారం సర్పంచ్ కొర్సా రమేష్, వినోబానగర్ సర్పంచ్ గంగావత్ నవీన్ తోపాటు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం వితరణ

తల్లాడ, జనవరి 9 (మహా న్యూస్): తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవం సందర్భంగా అంగర్ రిలీఫ్ వీక్ గా ప్రకటించి ప్రతిరోజు అన్నదానం చేస్తున్నాం. ఆ సందర్భంగా నారాయణపురం లూర్దు మాత హైస్కూల్ లో విద్యార్థులకు స్నాక్స్ (అల్పాహారం) వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డిస్టిక్ జాయింట్ సెక్రెటరీదారా శ్రీనివాసరావు , డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ కర్నాటి లక్ష్మరెడ్డి, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ 7వ రోజు లూర్దు మాత హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం వితరణ. డిసి వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి స్పాన్సర్ చేసినారు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నా మన్నారు. పిల్లలందరూ చక్కగా కష్టపడి చదువుకొని పై స్థాయికి వెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్, మాజీ సెక్రటరీ కిటికీ వెంకటేశ్వరరావు, తోట మురళి, హెచ్ఎం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రంప్ యుద్ధోన్మాద విధానాలను తక్షణమే మానుకోవాలి

ఖమ్మం (మహా): ట్రంప్ విధానాలపై ఖమ్మంలో నిరసన వ్యక్తం చేసిన ఇస్కాఫ్ బాధ్యులు.. ప్రజాస్వామ్యంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన నీచమైన యుద్ధోన్మాద విధానాలను మానుకోవాలని, లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఇస్కాఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొలికొండ శరత్ బాబు హెచ్చరించారు. వెనిజులా దేశంపై యుద్ధ విధానాన్ని నిరసిస్తూ ఇస్కాఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ వెనిజులా దేశ అధ్యక్షుడు, అతని భార్యని అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించాడు. నోబెల్ శాంతి బహుమతి కోరుతున్న ట్రంప్ నిజానికి యుద్ధోన్మాదిగ మారి స్వాతంత్ర దేశాన్ని, సార్వభౌమత్వాన్ని కాలరాసేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. దేశాల అంతరంగిక వ్యవహారాల్లో తలదూర్చి వారి వనరులను దోసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి అని అన్నారు. ఆయన పేరుతో చేస్తున్న అక్రమ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలకు ప్రజలు సిద్ధమవుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాఫ్ బాధ్యులు పరిశ పుల్లయ్య, కనపర్తి వెంకటేశ్వర్లు, గుర్రాల శ్రీనివాసరావు, పమ్మి రవి, దాసరి రాము, పాగి వెంకన్న, న్యాయవాదులు లతీఫ్, అమర్ చందు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.






# పోరుకు సై అంటున్న మాజీలు!

- వ్యూహరచనలో పోటీ దారులు
- ఎవరికి వారే చాప కింద నీరులా ప్రచారం
- ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే ముమ్మరమైన హడావుడి
- మాజీలకే మరోసారి అవకాశం ఇవ్వాలని కుటుంబాలను వేడుకుంటున్న వైనం

భద్రాద్రి బ్యూరో, మహా: కార్పొరేషన్ ఏర్పాటుపై పిటిషన్ల మూలంగా అసలు ఎన్నికలు జరుగుతాయో లేవో తెలియదు కానీ పోరు హడావుడి మాత్రం రోజురోజుకు అధికమవుతుంది. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎన్నికల వాతావరణం వేడెక్కడంతో పాటుగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న మాజీ కౌన్సిలర్లంతా ప్రధాన పార్టీలతో చర్చలు జరుపుతున్న పరిస్థితి నెలకొంది. కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ను కలుపుతూ కార్పొరేషన్ చేసిన విషయం తెలిసిందే. ఈ మూడు కలిపి మొత్తం 60 డివిజన్లుగా ఏర్పడ్డాయి. అయితే ఎక్కువగా మాజీ కౌన్సిలర్లు పోటీ చేసేందుకు ఉత్సాహంతో ఉరకలేస్తున్నారు. ఈనెల 20వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్నదని ప్రచారం జరుగుతుండడంతో పోటీ చేసేవారిలో టెన్షన్ మొదలైంది. గెలుపు పైనే పలువురు వ్యూహారచనలు చేస్తున్నారు. ప్రధానంగా మున్సిపల్ ఎన్నికలపై అధికార పార్టీ ప్రత్యేక గురి పెట్టింది. పంచాయతీ ఎన్నికలలో వచ్చిన ఫలితాలను మున్సిపల్ ఎన్నికల్లో కూడా రాబట్టుకునేందుకు అధికార పార్టీ ఆచితూచి అడుగులు వేస్తుంది. జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలో అన్ని స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకునేలా ఎత్తుగడలు వేయాలని ఎక్కడ కూడా ప్రతిపక్ష పార్టీకి అవకాశం ఇవ్వొద్దు అంటూ అంతర్గతంగా కాంగ్రెస్ ప్రముఖులు నేతలకు దిశా నిర్దేశం చేస్తున్న పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా మున్సిపాలిటీ ఎన్నికలపై భద్రాద్రి జిల్లా కేంద్రంలో మరో రెండు ప్రధాన రాజకీయ పార్టీలు సైతం కసరత్తు ముమ్మరం చేశాయి. మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు అనూహ్యంగా కొద్దిగా పుంజుకోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో కొంత ఆత్మస్థైర్యం నింపినట్ల య్యింది. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు బిఆర్ఎస్, బిజెపి పార్టీలు సైతం ఎన్నికలకు సై అంటుంది. దీంతో ఆయా పార్టీలు గెలుపు కోసం ఇప్పటినుంచి కసరత్తులు ముమ్మరం చేశాయి.



# సీఎం కప్ 2026 టార్చ్ ర్యాలీలో జ్యోతి ప్రజ్వలనం

**ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**




**సత్తుపల్లి,మహా:** సీఎం కప్–2026 క్రీడా పోటీలలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 1:30 గం' లకు క్రీడా టార్చ్ ర్యాలీ జ్యోతి సత్తుపల్లి మండలంలోకి ఘనంగా ప్రవేశించింది. ఈ సందర్భంగా నిర్వహించిన టార్చ్ ర్యాలీ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడా టార్చ్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సీఎం కప్ పోటీలు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని, యువత క్రీడల్లో ముందుకు రాణించాలని విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని ప్రోత్సాహక సందేశం ఇచ్చారు. సీఎం కప్ 2026 పోటీలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఐక్యత పెంపొందుతాయని తెలిపారు. ఈనెల 17 న జరగబోయే సీఎం కప్ క్రీడలలో ఉత్సాహంతులైన క్రీడాకారులు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు. టార్చ్ ర్యాలీ సత్తుపల్లి ప్రాంతంలో క్రీడా ఉత్సాహాన్ని మరింత పెంచిందని జిల్లా యువజన క్రీడల అధికారి సునీల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎండిఓ, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు,సోందు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వృత్తి విద్యా ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.




# పేదల ఆకలి నివారణకు హంగర్ సర్వీస్

**వారం రోజులు పాటు అన్నదానం... శభాష్ సత్తుపల్లి లయన్స్**






**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున జరుగుతున్న సేవా కార్యక్రమాల పట్ల ప్రజల నుంచి పెద్దఎత్తున అభినందనలు వెల్లివిరుస్తున్నాయి. గత నెలలో పేదలకు ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభించారు. 780 రోజులు గా ప్రతిరోజూ ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, బస్టాండ్ కూడలిలో యాచకులు, పేదలకు అల్పాహారం అందజేస్తున్నారు. సత్తుపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రమేశ్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా సత్తుపల్లిలో హంగర్ సేవా వారోత్సవంలో భాగంగా పేదలకు ఉచిత అన్నదానం చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి, మసీదు రోడ్ పలు చోట్ల రోగులకు, వృద్ధులకు, పేదలకు, యాచకులకు అన్నదానం చేశారు. ప్రైవేట్ పాఠశాలల సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు, లయన్స్ క్లబ్ సభ్యులు మరిశెట్టి సాంబశివ గుప్తా, పెనుగొండ రమేష్, గట్టే వాసు, సలీం, కలీల్, రహమద్, శ్రీను, వల్లి, యూనిస్ పాల్గొన్నారు.

# మనిషి ముసుగులో మృగం

- పన్నెండేళ్ల బాలిక జీవితాన్ని నాశనం చేసిన కామాంధుడు
- ఊట్లపల్లి గ్రామంలో వెలుగుచూసిన దారుణం
- వైద్య పరీక్షల్లో బయటపడిన బాలిక గర్భధారణ
- గ్రామ యువకుడిపై బాలిక ఆరోపణ
- పంచాయితీకి యత్నం.. అధికారులకు సమాచారం
- కఠిన చర్యలు, అవగాహన కార్యక్రమాలు కోరుతున్న గ్రామస్థులు

**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామంలో జరిగిన అమానుష ఘటన కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన పన్నెండేళ్ల గిరిజన బాలిక లైంగిక దాడికి గురై ఐదో నెల గర్భవతిగా ఉన్నట్టు వైద్య పరీక్షల్లో తేలింది. సదరు బాలిక తన అమ్మమ్మ ఇంటివద్ద ఉంటూ చదువుకుంటోంది. కొద్ది రోజులుగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు అశ్వారావుపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ గైనకాలజిస్ట్ నిర్వహించిన పరీక్షల్లో బాలిక గర్భవతిగా ఉన్నట్టు నిర్ధారణ కావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర షాక్‌కు గురయ్యారు. అనంతరం బాలికను నమ్మకంగా కూర్చోబెట్టి వివరాలు అడగగా, గ్రామానికి చెందిన మల్లం అరవింద్ (22) తనపై లైంగిక దాడికి పాల్పడినట్టు బాలిక వెల్లడించినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన విషయం బయటకు రాకుండా చేయాలనే ఉద్దేశంతో, ఇద్దరూ గిరిజనులే అన్న కారణంతో గ్రామంలోని ఓ ప్రజాప్రతినిధి పంచాయితీకి ప్రయత్నించినట్టు తెలుస్తోంది. ఈ పరిణామాలతో ఆగ్రహించిన గ్రామస్థులు వెంటనే చైల్డ్ డెవలప్‌మెంట్ శాఖ అధికారులకు సమాచారం అందించారు. మైనర్లపై జరుగుతున్న లైంగిక నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, ఇలాంటి ఘటనలపై రాజీ ప్రయత్నాలకు తావులేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో బాలల భద్రత, ఆరోగ్యం, లైంగిక నేరాలపై చట్టాలు విధించే శిక్షలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత శాఖలను గ్రామస్థులు కోరుతున్నారు.



# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**మహా దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండలంలోనీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పాఠశాలల్లో సంక్రాంతి శోభ ముందస్తుగానే వచ్చేసింది. పాఠశాలలకు సెలవులు కావడంతో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు రంగవల్లు పోటీలు నిర్వహించారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ వరరాజు ఆధ్వర్యంలో కళాశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నరసాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గులు పోటులు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్ నరసాపురం హెచ్ఎం శ్రీనివాసరావు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.











# స్వాతి హై స్కూల్లో సంక్రాంతి సందడి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మహా:** పాల్వంచ బొల్లారిగూడెంలో ఉన్న స్వాతి హై స్కూల్ లో శుక్రవారం సరదాగా సంక్రాంతి సంబరాలు సందడిగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా మగ పిల్లలు పతంగులు ఎగరేశారు. ఆడపిల్లలకి రంగోలి కాంపిటీషన్ పెట్టి బహుమతులు అందజేశారు. భోగి మంటను పెట్టారు. తర్వాత చిన్నపిల్లలకు భోగి పళ్ళను పోశారు. మరికొందరు పిల్లలు హరిదాసు వేషాలలో ఆడి పాడారు. ఈ సంబరాలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నీలిమ చౌదరి, కరస్పాండెంట్ శ్రీనివాస్ చౌదరి, కోఆర్డినేటర్ భవాని, విజయ లక్ష్మి, శ్రీనివాస్, కావ్య, తిరుపతమ్మ, స్వాతి, సుప్రి య, పూజిత, శ్యామల, శ్రావణి, బాలాజీ, స్వప్న సమత, నహీం, కళ్యాణి, ప్రియాంక పాల్గొన్నారు.







